

# భావన

## సుభాషితాల సంకలనం

# భావన

నూరు అంశాలపై
దాదాపు ఐదు వందల
సుభాషితాల సంకలనం

*సంకలనకర్త :* **డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి**
*సహ సంకలనకర్త :* **డా॥ నాగినేని భాస్కరరావు**

రిజిష్టర్డ్ నం : 1/64

*మా చిరకాల మిత్రులు, యువభారతి జీవితసభ్యులు*
***శ్రీ పరవస్తు గోపాలకృష్ణగారి*** *ఆర్థిక సహాయంతో ముద్రితం.*
*వారికి మా హార్దిక ధన్యవాదాలు*

*ప్రచురణ*

**యువభారతి**

ఆంధ్రసారస్వత పరిషత్ భవనములు
తిలక్‌రోడ్, హైదరాబాద్ – 500 001

# Bhavana

A Collection of quotations

© Yuva Bharathi, Andhra Saraswatha Parishat Buildings,
Tilak Road, Hyderabad - 500 001.

| | | |
|---|---|---|
| Publication No | : | 29 |
| First Edition | : | 3200 Copies - 1st December, 1974 |
| Second Edition | : | 2000 Copies - 4th January, 1976 |
| Third Edition | : | 1000 Copies - 15th January, 1982 |
| Fourth Edition | : | 1000 Copies - 10th August, 2012 |
| Cover Design Concept | : | **Seela Veerraju** |
| Cover Design | : | **T. Mallesh** |
| DTP | : | **K.B.T. Kondaiah** |
| Book Production | : | 'Pustaka Shilpi' - **T.Muralidhar Goud.** |
| Printed at | : | **Karshak Art Printers**<br>40 APHB - Vidyanagar,<br>Hyderabad - 500 044. |
| For Copies | : | **Yuva Bharathi**<br>Andhra Saraswatha Parishat Building -<br>Tilak Road, Hyderabad - 500 001<br>Cell : 9247 328 440, 9290 702 328<br>and at **all leading book shops** |
| Price | : | ` 50 $ 5 |

# మా మాట

**“చు**ట్టూరా ఆవరించుకుని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటె ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది” అనే ధ్యేయంతో 1963లో విజయదశమి (అక్టోబర్ 27) నాడు యువభారతి ఆవిర్భవించింది. యువభారతి సమాజహితం కోసం, సాహిత్య అభ్యుదయం కోసం కృషిచేస్తున్నది. సమాజంలో సౌమనస్యం, సౌజన్యం పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నది. వ్యక్తులు ఉన్నత భావాలను, నిర్మాణాత్మక దృక్పథాలను ఏర్పరచుకోడానికి ప్రోత్సహిస్తున్నది. ఉత్తమ భావప్రసరణానికి పుస్తకాలు చక్కని సాధనాలు. పాతకొత్తల మేలు కలయికను ప్రాతిపదికగా పెట్టుకుని ఇప్పటివరకు 180 పుస్తకాలు ప్రచురించింది. ఆ పుస్తకాలను అందరికీ అందుబాటులో ఉండేవిధంగా సాధ్యమైనంత వరకు తక్కువ ధరకే అందించింది.

యువభారతి ప్రస్తుతం ప్రతి నెల మొదటి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయంలో ఆచార్య వంగపల్లి విశ్వనాథంగారి ఆధ్వర్యంలో యువకులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయంలో వక్తృత్వం, రచన, సమీక్ష మొదలగు సామర్థ్యాలను పెంపొందించుకోడానికి ‘ప్రతిభ’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి, డా॥ దివాకర్ల వేంకటావధాని వంటి ప్రముఖుల జయంతి సభలను ఇతర సాహితీ సభలను ఏర్పాటు చేస్తున్నది. ఇంతకుముందు ప్రచురించి ప్రస్తుతం అందుబాటులో లేని కొన్ని ప్రచురణలను పునర్ముద్రించడానికి ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగానే వేమన్న వేదం, భోగినీ లాస్యం, ప్రజాసూక్తం మొదలగు పుస్తకాలను ప్రచురించింది. ఇప్పుడు ‘భావన’ను ప్రచురిస్తున్నది. త్వరలో ‘కావ్యలహరి’ మొదలగు పుస్తకాలను ప్రచురించ బోతున్నది. ఉడుతా భక్తిగా యువభారతి చేస్తున్న భాషా సేవకు అండదండలుగా నిలుస్తున్నది ప్రజలు. వారి సౌహార్దం, భాషా ప్రియత్వమే మా పెట్టుబడి.

తాము నమ్మిన లక్ష్యం కోసం జీవితాలను ధారపోసిన వారే మహాపురుషులౌతారు. వారు తమ అనుభవంలోని అనేక విషయాలను కొద్ది మాటలలో చెప్పడానికి ప్రయత్నించారు. అవే సుభాషితాలు. వాటిని చదివి ఆకళింపు చేసుకొని నిజాయితీగా ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించేవారి శీలం పెంపొంది వ్యక్తిత్వం పట్ల నమ్మక మేర్పడుతుంది. అటువంటి కొన్ని సుభాషితాల సంకలనమే ఈ ‘భావన’. ఈ సంకలనాన్ని ఏర్చి కూర్చడంలో ప్రధాన భూమిక వహించినవారు యువభారతి పూర్వ సహసమావేశ కర్త, పూర్వ ఉపాధ్యక్షులు డా॥ నాగినేని భాస్కరరావుగారు.

ఈ ‘భావన’ పుస్తకాన్ని పునర్ముద్రణకోసం ఆర్థిక సహాయం అందించిన వారు యువభారతి జీవిత సభ్యులు శ్రీ పి.గోపాలకృష్ణగారు. వారు గత 44 సం॥లుగా యువభారతి కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నారు. సహృదయులు, సాహితీప్రియులు. మౌనంగా ఉత్తమ కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలను అందించే స్వభావం కలవారు. యువభారతి సహృదయ సాహితీ ప్రియుల ప్రోద్బలంతో తన సాహితీ స్వర్ణోత్సవాలను జరుపుకోడానికి సంకల్పించింది. ఆ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి మీ సహాయ సహకారాలను మనస్ఫూర్తిగా అర్థిస్తూ.. శుభాకాంక్షలతో.

*మాడభూషి అనంతాచార్య*
అధ్యక్షుడు
**యువభారతి**

10.8.2012,
శ్రీకృష్ణ జన్మాష్టమి

# అనుక్రమణిక...


1. అందం ------------- 13
2. అజ్ఞానం ------------- 13
3. అధికారం ------------ 14
4. అదృష్టం ------------- 14
5. అనుభవం ------------ 14
6. అప్పు --------------- 15
7. అలంకారం ----------- 15
8. అసూయ-------------- 16
9. అహింస--------------16
10. ఆకలి ------------- 16
11. ఆచారం ------------ 17
12. ఆత్మ -------------- 17
13. ఆయుధాలు, సైన్యం ----- 18
14. ఆరోగ్యం ------------ 18
15. ఆలోచన ------------ 19
16. ఆశ -------------- 19
17. ఆశయం-ఆచరణ ------ 20
18. కర్మ -------------- 20
19. కర్షకుడు, కార్మికుడు ----- 21
20. కవి, కవిత్వం ---------- 21
21. కష్టం, సుఖం ---------- 22
22. కళలు, కళాకారుడు ----- 23
23. కార్యసాధన ---------- 24
24. కాలం ------------- 24
25. కుటుంబం ----------- 24
26. కోపం ------------- 25
27. గర్వం ------------- 26
28. చట్టం ------------- 26
29. చరిత్ర, చరిత్రకారుడు --- 27
30. జ్ఞానం ------------- 27
31. జ్ఞాపకాలు ---------- 28
32. జీవితం ------------ 28
33. తప్పు, తొందరపాటు --- 29
34. త్యాగం ------------ 29
35. తిరుగుబాటు --------- 30
36. దాంపత్యం ---------- 31
37. దారిద్ర్యం ---------- 32
38. దాస్యం ------------ 33
39. దుఃఖం ------------ 33
40. దేవుడు ------------ 34
41. దేశం, దేశభక్తి --------- 34
42. ద్వేషం, దుర్మార్గం ------ 35
43. దోపిడి ------------- 36
44. ధనం ------------- 36
45. ధర్మం ------------ 37
46. నాగరికత ---------- 38
47. న్యాయం ----------- 38
48. నీతి -------------- 39
49. నేరము-శిక్ష --------- 40
50. పగ -------------- 40
51. పఠనం, పుస్తకం ------- 41
52. పత్రికలు, వార్తలు ------- 41

53. పరలోకం ----------- 42
54. పరోపకారం ---------- 43
55. పుట్టుక, చావు ---------- 43
56. పొదుపు ----------- 44
57. ప్రజలు ----------- 44
58. ప్రజాస్వామ్యం, కమ్యూనిజం 44
59. ప్రపంచం ---------- 45
60. ప్రభుత్వం ----------- 46
61. ప్రవర్తన ------------ 46
62. ప్రేమ ------------- 47
63. బాధ్యత ------------ 48
64. బాల్యం ------------ 48
65. భక్తి --------------- 48
66. భయం ------------- 49
67. భాష -------------- 50
68. భౌతిక వాదం -------- 50
69. మతం ------------- 51
70. మేధావి ------------- 52
71. మోసం ------------ 52
72. మోహం ----------- 53
73. మోక్షం ------------- 53
74. మౌనం ------------- 54
75. యువత ------------ 54
76. యౌవనం ----------- 55
77. రాజకీయాలు ---------- 55
78. లోభత్వం ----------- 56
79. వార్ధక్యం ----------- 56
80. విద్య -------------- 57
81. వివాహం ----------- 58
82. వృత్తి, ప్రవృత్తి -------- 58
83. వైరాగ్యం ------------ 58
84. వ్యక్తిత్వం, గుణాలు ----- 59
85. వ్యసనాలు ---------- 60
86. వ్యాధులు, వైద్యం ------ 60
87. శత్రువు ------------ 61
88. శాంతి-సమరం ------- 61
89. సత్యం ------------ 62
90. సంఘం ------------ 63
91. సంతోషం ----------- 64
92. సంప్రదాయం -------- 64
93. సంభాషణ ----------- 65
94. సంస్కరణ ----------- 65
95. సృష్టి -------------- 65
96. సహనం ----------- 66
97. సాహిత్యం ---------- 66
98. స్వార్థం ------------ 67
99. స్త్రీ --------------- 68
100. స్నేహం ----------- 68
101. హక్కులు ---------- 69
102. హేతువాదం -------- 69
103. క్షమ ------------- 70

# భావన

## 1. అందం

హృదయ సౌందర్యము లేని శరీర సౌందర్యం వ్యర్థం. *–వివేకానంద*

సౌందర్యము, ఆనందము విడదీయరాని రెండు శక్తులు. *–అరవిందయోగి*

చూడఁదగినదైనఁ జూడఁగ వలయు రా.

“అందమె ఆనందం – ఆనందమె జీవితమకరదం”. *–సముద్రాల (సీనియర్)*

సౌందర్యం గొప్పదే కాని ఆ సౌందర్యాన్ని
ఆరాధించగల సహృదయత ఇంకా గొప్పది. *–కాల్టన్*

## 2. అజ్ఞానం

తెలియని మనుజుని సుఖముగ
దెలుపందగు సుఖతరముగ దెలుపగ వచ్చున్
దెలిసిన వానిందెలిసియుఁ
దెలియని నరుఁదెల్ప బ్రహ్మదేవుని వశమే. *–భర్తృహరి*

కుక్కనందలమునఁ గూర్చుండఁబెట్టిన
నొక్క మనసుతోడ నుండఁబోదు
ఆత్మ నిలుపలేని యజ్ఞానియును నట్టె. *–వేమన*

అజ్ఞుల నోరు మూయవచ్చునే. *–పాపరాజు*

గంగానది నరుని అంత– రంగమ్మున ప్రవహించగ
అందు పునీతుండుగాక– అజ్ఞుండై తిరుగునతడు. *–గాంధీజీ*

అజ్ఞానమనేది మనస్సుకు రాత్రివంటిది. ఈ రాత్రిలో తారాచంద్రులు కూడా ఉండరు. *–కన్‌ఫ్యూషియన్*

## 3. అధికారం

అల్పబుద్ధివాని కధికార మిచ్చిన
దొడ్డవారినెల్ల దొలఁగఁగొట్టు. *–వేమన*

అధికారం చేతిలో వున్నవాడల్లా దొంగే అవుతాడు. –ఉన్నవ లక్ష్మీనారాయణ

అధికారానికి కూడా హద్దులున్నాయి. ఇది గుర్తించకపోవటం వల్లనే గొప్పగొప్ప సామ్రాజ్యాలు నాశనమైనాయి. *–బెర్ట్రండ్ రసెల్*

అవనిలోపల నధికార మబ్బెనని
క్రిందివారలనెప్పుడుఁ గినియఁదగదు. *–కందుకూరి వీరేశలింగం పంతులు*

## 4. అదృష్టం

అవసరానికి ఆదుకునే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కాని మిత్రుల సహాయం స్వీకరించాల్సిన అవసరమే రాని వ్యక్తి అంత కంటె అదృష్టవంతుడు. –వార్విక్

అదృష్టం నిరంతర కృషి అడుగుజాడలలో నడిచి వస్తుంది. *–గోల్డ్ స్మిత్*

ఆకాశంలోంచి వస్తున్న వెలుగు ఏ నక్షత్రానిదని చెప్పగలం? అదృష్టాలవల్ల లభించే సుఖం కూడా అంతే. *–బేకన్*

అదృష్టం చెప్పిరాదు, దురదృష్టం చెప్పిపోదు. *–తెలుగు సామెత*

## 5. అనుభవం

అనుభవం లేని శబ్దజ్ఞానం గుడ్డిది. *–వివేకానంద*

అనుభవమే ఒక పాఠశాల. *–ఫ్రాంక్లిన్*

అనుభవమే శాస్త్రం, మాటలే మంత్రాలు. *–తెలుగు సామెత*

## 6. అప్పు

అప్పుదీయ రోత హరిహరాదులకైన
మొప్పెతోడ మైత్రి మొదలె రోత
తప్పు బలుక రోత తాకట్టు కడు రోత. –*వేమన*

అప్పు లేనివాడె అధిక సంపన్నుడు. –*వేమన*

ఒకనికి చెయి సాచుట తనకున్న స్వేచ్ఛ అమ్ముకొనుట. –*గాంధీజీ*

ఋణశేషం, అగ్నిశేషం, శత్రుశేషం ఉండకూడదు. –*ఒక సూక్తి*

## 7 అలంకారం

తామర సాక్షికెందు
తల్లిదండ్రులు పెట్టని సొమ్ము పెన్నెరుల్. –*చేమకూర వేంకటకవి*

నగలు లేవటంచు వగజెందుటే గాని
నగలవల్ల లేని సొగసురాదు;
మగువకేల నగలు మనసిచ్చు మగడున్న? –*నార్ల వెంకటేశ్వరరావు*

పుస్తకాలు అలంకరణకోసం వ్రాయబడలేదు, కాని పుస్తకాలంత అందంగా ఇంటిని అలంకరించే సామగ్రి మరొకటి లేదు. –*హెన్నీ బీచర్*

భూషలు గావు మర్త్యులకు భూరి మయాంగద తార హారముల్
భూషిత కేశ పాశ మృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని భూషితుఁజేయుఁ బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్. –*భర్తృహరి*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhavana**

* * *